కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 13 నవంబర్ 2025




చిన్నమండెంలో సభ అనంతరం సిఎంకు వీడ్కోలు పలుకుతున్న కడప జిల్లా కలెక్టర్, ఎస్పీలు



చిన్నమండెంలో సభ అనంతరం సిఎంకు వీడ్కోలు పలుకుతున్న కడప జిల్లా జెసి అదితిసింగ్

# మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయడమే లక్ష్యం

## గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**చిన్నమండెం నవంబర్ 12 ప్రభాతవార్త:**

సొంత ఇంటి కల నిజం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 3,00,192 పేద కుటుంబాలకు ఇళ్లను అందించి వారిని ఇంటి యజమానులుగా చేసే బృహత్తర కార్యక్రమానికి బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం దేవగుడిపల్లి నుండి లాంచనంగా లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేసే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన సభావేదికలో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల 192 ఇండ్లను వర్చువల్ గా ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వారిని పారిశ్రామిక వేత్తలను చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానన్నారు. బిడ్డలను బాగాచదివించాలని తెలిపారు. వారి చదువుల్లో ఐటికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పుడే ప్రతి కుటుంబంలోనూ పారిశ్రామిక వేత్తలు తయారు అవుతారని చెప్పారు. ప్రతి పేదవానికి ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.వచ్చే ఉగాది నాటికి పేదలకు మరిన్ని ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. దేవగుడిపల్లి రాజీవ్ కాలనీలో స్వయంగా గృహ





సభలో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రవేశాలను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సభావేదికలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. వేదిక పైనున్న పెద్దలు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత ఆంధ్రా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రగారికినాయుడుకి రాయచోటి ప్రజానికం తరఫున ధన్యవాదాలు తెలియజేసారు .ఈ 16 నెలల్లోనే ఈ నియోజకవర్గానికి ఎన్నో కార్యక్రమాలు మీ ద్వారా అందిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన నియోజకవర్గానికి జలజీవన్ మిషన్ క్రింద ఆరు మండలాలకు 300 కోట్ల రూపాయలతో త్రాగే నీరు అందించేందుకు రాష్ట్రంలోనే మొదట టెండర్ పిలిచిన వర్క్ కూడా మన నియోజకవర్గానిదే అని తెలేపారు. వెలిగళ్ళ ప్రాజెక్టు వల్ల ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇవ్వచ్చు అని తెలుసుకొని అన్ని చెరువులను నింపాలని ఆదేశాలను ఇవ్వడం జరిగినది. మన నియోజకవర్గంలో ప్రతి ఒక్క పని అనుక్షణం ముఖ్యమంత్రి నేతృత్వంలో జరుగుతున్నాయి. గత 30 సంవత్సరాల నుండి ఉన్న రాయచోటి గవర్నమెంట్ హాస్పిటల్ లో 100 పడకల నుండి 150 పడకల హాస్పిటల్ ను చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుంది. అలాగే మనం ఈ 16 నెలల్లోని సుమారు 12 కోట్ల రూపాయలతో పాట్ హోల్స్ వేసుకోవడం, ఈ జిల్లాలోనే 29 రోడ్లను ఆర్ అండ్ బి క్రింద మంజూరు చేసిన ఘనత మన ప్రభుత్వానికే దక్కింది. 70 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం కూడా జరిగింది. ఇలా ప్రతి ఒక్క కార్యక్రమం ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈ నియోజకవర్గంలో జరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ నియోజకవర్గములోని మహిళా మణులు ఉచితంబస్సు పథకం ద్వారా చాలా సంతోషంగా ఉన్నారు. ప్రతి ఇంట్లో తల్లికి వందనం మరియు అన్నదాత సుఖీభవ పథకం వచ్చిందని సంతోషంగా చెబుతున్నారు. మన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రూ. 4000,6000,8000, 15000 పెన్షన్ అందరికీ వస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఏవైతే కార్యక్రమాలు చేపట్టాలనుకున్నామో అవన్నీ పూర్తి చేస్తున్నారన్నారు. నియోజకవర్గం లో ఏ చెరువుంది, ఏ ప్రాజెక్టు ఉంది, వెలిగల్లు ప్రాజెక్టుకు ఎవరు శంకుస్థాపన చేశారు, ఎన్ని ఎకరాలకు ఆయకట్టు ఇచ్చే ప్రతీ విషయం ముఖ్యమంత్రి వర్యులకు బాగా తెలుసు అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నియోజకవర్గంలోని ప్రతి రైతుకి వెలిగల్లు, హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీరును అందుతుందని తెలియజేశారు. ప్రజలు ఎప్పుడు మీమీద నమ్మకంతో ఉంటారనితెలియజేసుకుంటున్నాము. అలాగే మా ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం అని తెలిపారు. సుమారు 100 ఎకరాల్లో ఎం ఎస్ ఎం ఈ పార్కును ఏర్పాటు చేయడం జరిగింది. దానికి రాయచోటి ప్రజానీకం ద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ముఖ్యంగా రాయచోటిలో ఉన్న త్రాగునీటి సమస్యను తీర్చడానికి 30 కోట్ల రూపాయలతో బోర్లను వేయించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ పథకమైన జలజీవన్ మిషన్ ను మొదటగా రాయచోటి నియోజకవర్గానికి ఇవ్వడం చాలా సంతోషమైన విషయం అన్నారు. ఎందుకంటే జల్జీవన్ మిషన్ ద్వారా 840 గ్రామాలకు నీరును అందిస్తున్నామన్నారు. వెలిగల్లు మరియు రోళ్ల మడుగు ప్రాజెక్టు ద్వారా 100 శాతం అందరికీ త్రాగునీరు అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో మన నియోజకవర్గాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి అందరూ కృషి చేయాలన్నారు. మన ముఖ్యమంత్రి నేతృత్వంలో మరియు మన యువ నాయకులు లోకేష్ నేతృత్వంలో వచ్చే 20 ఏళ్లలో మన తెలుగుదేశం పార్టీ జెండా నిలబెడతామనిసభాముఖంగా అన్నారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థ సారథి మాట్లాడుతూ కర్ణాటకలో 600 రూపాయలు మాత్రమే పింఛన్ ఇస్తుండగా మన ప్రభుత్వం 4000 రూపాయలు ఇస్తుందని తెలిపారు.ఆ ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు అన్నారు.ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు.గండికోట ను అభివృద్ధి చేసి టూరిజం చేయడం కోసం కోట్ల రూపాయలను ముఖ్య మంత్రి మంజూరు చేశారని చెప్పారు.యస్ టి,బి సి,యస్ సిలను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు.అనంతరం మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం హెలిప్యాడ్ వద్ద కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యం యల్ ఏ లు నియోజకవర్గం ఇంచార్జులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



సభకు హాజరైన మహిళలు, సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు




### సిఎం సభ విజయవంతం

చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతం అయింది. సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేశారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఇతర అధికారులు పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు కృషి చేశారు. ఇక్కడి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షల గృహ ప్రవేశాలను సిఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. కర్నూలు రేంజ్ డిఐజి కోయా ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎస్పీ ధీరజ్ కనుబిల్లి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఏడాదిలోనే రాయచోటి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రెండు సార్లు పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చేసిన ఉద్వేగమైన ప్రసంగం అటు చంద్రబాబు, ఇటు అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకుంది. ఈ సభ ద్వారా మంత్రి మండిపల్లి ఖ్యాతి మరింత పెరిగింది. ఆయన సొంత మండలంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సభ సజావుగా సాగడంతో మండిపల్లి వర్గీయుల ఆనందానికి అవదుల్లేకుండా పోయాయి.













## ప్రైవేటీకరణపై తీవ్రంగా ఉన్న ప్రజా వ్యతిరేకత

### కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

### ప్రైవేటీకరణను విరమిం చుకునేంతవరకు ఉద్యమాలు ఉధృతం

### కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**పులివెందుల నవంబర్ 12, ప్రభాత వార్త :**

మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం పట్ల ప్రజల్లో తీవ్రంగా వ్యతిరేకత ఉందని ప్రతి వారం ప్రభుత్వం మంగళవారం చేస్తున్న అప్పుతో కళాశాల నిర్మాణాలు పూర్తి చేయచ్చు అని, ఎకరాకు వంద రూపాయ లు చొప్పున వేలకోట్ల ఆస్తి ప్రైవేటు వ్యక్తులకు ధారదత్తం చేస్తున్నారు అని ప్రైవేటీక రణతో రాష్ట్రానికి ద్రోహం చేసిన వ్యక్తిగా చంద్ర బాబు చరిత్రలో నిలిచిపోతారు అని కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ప్రైవేటీకరణను విరమించుకునేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయడంపై నిరసనగా బుధవారం చేపట్టిన ప్రజా ఉద్యమం కార్యక్రమంలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్ జయమ్మ పార్క్ నందు దివంగత నాయకురాలు వైయస్ జయమ్మ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ ప్రారంభించారు. ప్రధాన రోడ్ల మీదుగా ర్యాలీ వెంట తరలివెళ్లి ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఏవో రవీంద్రనాథ్ రెడ్డికి నెత్తిపత్రం అందజేశారు అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేయడంపై కూటమి ప్రభుత్వం మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఇప్పటికైనా మొద్దు నిద్ర లేచి పెండింగ్ లో ఉన్న మిగిలిన పనులను పూర్తి చేసి ప్రైవేటీకరణ చేయడాన్ని విరమించుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతి వారం మంగళవారం రోజున వేల కోట్ల అప్పు చేస్తోందని ఒక్క మంగళవారం చేసే అప్పుతో పెండింగ్లో ఉన్న కళాశాలల నిర్మాణాలన్నిటిని పూర్తి చేయవచ్చని ఆయన అన్నారు. మొత్తం కళాశాల నిర్మాణానికి 8500 కోట్లు తో జగన్మోహన్ రెడ్డి ప్రారంభించగా ఇప్పటికే 5000 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని మిగిలిన 3,500 కోట్లు పూర్తి చేస్తే ఏడు మడికల కాలేజీలను ప్రజలకు అందుబాటులోకి తేవచ్చు అన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం విరమించుకోకపోతే రాష్ట్రానికి ద్రోహం చేసిన వాడిగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. పురుగు రాష్ట్రాలైన కర్ణాటక తదితర రాష్ట్రాలు మెడికల్ కళాశాలలను ప్రైవేటీ కరణ చేయడానికి నిర్ణయం తీసుకోగా ఆ రాష్ట్రాలలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో విరమించుకోవడం జరిగిందన్నారు. ఒక వైయస్సార్ కడప జిల్లాలోనే 4 లక్షల నుంచి 5 లక్షల వరకు ప్రజలు సంతకాలు చేశారంటే రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరణలో ప్రజలు ఏ విధంగా ఉత్సాహం చూపుతున్నారో ప్రైవేటీకరణను ఏ విధంగా వ్యతిరేకిస్తున్నారో అర్థం అవుతుందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో దోపిడి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని జేబులు నింపుకునే కార్యక్రమం తప్ప ప్రజాప సంక్షేమం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి అవినాష్‌రెడ్డి

## కోళ్ల బయలు పంచాయతీ సెక్రటరీ సస్పెండ్

**మదనపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త**

మదనపల్లి రూరల్ మండలం కోళ్ల బయలు పంచాయతీ సెక్రెటరీ మంజులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తరాలు జారీ చేశారు. సెక్రెటరీ పై వచ్చిన అవినీతి ఆరోపణలపై నిజా, నిజాలు తెలుసుకుని పిఆర్ఆర్‌డి, రాష్ట్ర కమిషనర్ విచారించి అన్నమయ్య జిల్లా డిపిఓకు సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో పి.ఆర్.ఆర్.డి. తాడేపల్లి, గుంటూరు రాష్ట్రములోని అన్నిగ్రామ పంచాయతీలలోని పన్నుల వసూళ్లు, ఫీజులు, రశీదుల పోర్టల్ ద్వారా యుపిఐ ఆన్లైన్ మోడ్లలో మాత్రమే చెల్లింపులు/వసూళ్లు చేయవలసినదిగా ఏప్రిల్ మాసము నుండి పలుమార్లు సూచనలు జారీ చేశారు. జిల్లాగ్రామ పంచాయతీ అధికారి, అన్నమయ్య జిల్లా జూమ్, వాట్ సప్ గ్రూప్ కాల్ తద్వారా, అనేసార్లు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ, మదనపల్లె మండలము, కోళ్ళబైలు గ్రామ పంచాయతీ కార్యదర్శి మంజుల పంచాయతీ వసూళ్ళలో చేతి వాటాన్ని ప్రదర్శించి, గ్రామ పంచాయతీ నందు పన్నులు స్వప్ణంచాయతీ పోర్టల్ ద్వారా వసూళ్లు చేయవలసియుండగా, ప్రభుత్వ నిబంధనలు కాదని, మాన్యూవల్ రశీదులు ద్వారా ఇష్టారాజ్యంగా పన్నులు వసూళ్లు చేసి జేబులు నింపుకుందని భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కమిషనర్, పి.ఆర్, ఆర్.డి. ఆదేశాల మేరకు మంజుల, పంచాయతీ కార్యదర్శి, కోళ్లబైలుగ్రామ పంచాయతీ, విధుల నుండి సస్పెండ్ చేయవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు.



## కొనసాగుతున్న ఫేస్ వాష్ అండ్ గో

**కడప క్రైం, నవంబరు 12, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రహదారులపై ప్రమాదాలు జరగకుండా ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. జిల్లాలోని రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపుతున్నారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు ఇతర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు.



## కడప బాలోత్సవం 3 ను విజయవంతం చేయండి

**పులివెందుల నవంబర్ 12 ప్రభాత వార్త :**

కడప జిల్లా కేంద్రంలోనీ మరియాపురం నందలి సెయింట్ జోసెఫ్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో నవంబర్ నెల 29, 30తేదీ లలో జరిగే కడప బాలోత్సవం 3జయప్రదం చేయాలని కడప బాలాజీ కమిటీ బాలోత్సవం కమిటీ అధ్యక్షులు నాగమణి రెడ్డి, అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి రాజశేఖర్ రాహుల్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. బుధవారం పులివెందుల పట్టణంలోని గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కడపలో జరిగే బాలోత్సవం 3 నికి పులివెందుల ప్రాంతం నుంచి పాఠశాలల విద్యార్థులు పాల్గొనేటట్లుగా ఆయా స్కూల్ యాజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో స్థానిక నాయకులు గఫూర్, కడప జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు శివరాం,వేదిక్ మ్యాథమెటిక్స్ బాలశివ మొదలైన వారు పాల్గొన్నారు.

## పులివెందులలో టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం

**పులివెందుల నవంబర్ 12 , ప్రభాత వార్త :**

తెలుగుదేశం పార్టీని పులివెందులలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని నియోజవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీనీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, పులివెందుల నియోజకవర్గంలోని మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ మరియు బూత్ కమిటీల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ పులివెందుల ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ముఖ్య అతిథిగా హాజరై, నూతన కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించి, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.




## కోటి సంతకాల కార్యక్రమం

పెనగలూరు నవంబరు 12 ప్రభాతవార్త



మండలంలో రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణ వ్యవహారాలు ప్రైవేటు పరం చేయడం పట్ల ప్రజలు సంయుక్తంగా కోటి సంతకాలు చేసి వ్యతిరేకించాలని వైసీపీ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఉప సర్పంచ్, వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవూరు చిన్న వెంగల్ రెడ్డి అధ్యక్షతన రచ్చబండ సమావేశం జరిగింది. ఈ సమావేశాలలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పెనగలూరు రైల్వే కోడూరు పుల్లంపేట మండల కన్వీనర్లు కే చక్రపాణి ఆర్ ద్వజారెడ్డి ముస్తఫా కోడూరు సర్పంచ్ సాయి ఎన్ఆర్‌పురం సర్పంచ్ సుజాత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళబైలు గ్రామ కార్యదర్శిపై ఫిర్యాదు

మదనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రూరల్ మండలంలోని కోళ్ళబైలు గ్రామ పంచాయితీ కార్యదర్శి మంజుల అక్రమ పన్నుల వసూళ్ళపై బహుజన యువసేన ఆ ద్వర్యంలో గ్రామ ప్రజలు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బివైఎస్ అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి మంజుల చేసిన అక్రమాలపై ఆధారాలతో సహా సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో జరిగే అభివృద్ధిని అడ్డుకోవాల్సిన అవసరం తమకు లేదని గ్రామ కార్యదర్శి చేసిన ప్రజాదుర్వినియోగంపైనే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కార్యదర్శికి మద్దతుగా పాలకవర్గ నాయకులు చేస్తున్న ఆరోపణలను వారు ఆదారాలతో సహా తిప్పికొట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు క్రిష్ణమూర్తి ప్రజలు పాల్గొన్నారు.

## కిడ్నీ దొంగలను కఠినంగా శిక్షించాలి

మదనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న దృశ్యం

కిడ్నీ దొంగలను కఠినంగా శిక్షించి డిసిహెచ్ఎస్ ఆంజినేయులను అరెస్టు చేసి ఆసుపత్రిని మూసివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లెలో కిడ్నీ రాకెట్ ముఠా గుట్టును విప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యవహారంలో ఎంతోమంది మృత్యువాతపడ్డారని మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, ప్రభాకర్‌రెడ్డి, క్రిష్ణమూర్తిలు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారాన్ని విజయవంతం చేయండి

మదనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లు

వ్యవసాయ మార్కెట్‌యార్డు పాలకవర్గం గురువారం జరగనున్న ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయాలని చైర్మెన్ జంగాల శివరామ్, వైస్‌ఛైర్మెన్ రామిశెట్టి ఆంజినేయులు తెలిపారు. పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రులు నాదేళ్ళ మనోహర్, సత్యకుమార్‌యాదవ్, మండపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరీలతో పాటు కూటమిపార్టీలకు చెందిన బిజెపి, జనసేన, టిడిపి నాయకులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజంతుల్లాఖాన్, డైరెక్టర్లు సుబ్రమణ్యంరెడ్డి, చల్లా నరసింహులు, బర్నేపల్లి రవికుమార్, డ్యాన్స్‌రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## పిపిపి విధానంపై వైకాపాచే భారీ ర్యాలీ

మదనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :



డిఏఓకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైకాపా అధిష్టానం పిలుపు మేరకు గురువారం పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. సిటిఎం రోడ్డు, చిత్తూరుబస్టాండు మీదుగా సబ్‌కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి సబ్‌కలెక్టరేట్‌లోని డిఏఓ నిర్మలాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, పరిశీలకులు అనూషారెడ్డి, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మేదలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో నిర్మాణదశలో ఉన్న మెడికల్ కళాశాలలను పిపిపి విధానంతో ప్రైవేటీకరణ చేయడం సమంజసం కాదన్నారు. పిపిపి విధానంతో నిరుపేదలకు వైద్యం, విద్య దూరం అవుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెడికల్ కళాశాలల పిపిపి విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర మహిళా నాయకులు షమీంఅస్లాం, శ్రీనాథ్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ జింకాచలపతి, కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :



ఇండ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని అంకిశెట్టిపల్లెలో గృహనిర్మాణశాఖ ఆద్వర్యంలో ప్రభుత్వ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పక్కాగృహాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అద్దె నివాసాలకు పూర్తిగా స్వస్తిచెప్పి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఇండ్లల్లో కాపురం ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడి రమేష్‌రెడ్డి, డిఈ దీన్‌దయాల్‌రాజు, హౌసింగ్ సిబ్బంది, టిడిపి నాయకులు సిమెంటు రమణ, చెంద్రాయుడు, గురునాథ్‌యాదవ్, ఆలయ ఛైర్మెన్ నవీన్‌చౌదరి, కొప్పల వెంకటరమణ, రైస్‌మిల్ శశికుమార్, ఎమ్మార్పిఎస్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పప్పు దినుసుల పంపిణీ

తొండూరు నవంబర్ 12 ప్రభాతవార్త:



గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అరిఫుల్లా సమక్షంలో క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచిత పోషకాహార పంపిణీలో బాగంగా వ్యాధిగ్రస్తులకు వేరుశనగ పప్పు, కందిపప్పు, గోధుమపిండి, బెల్లం, రాగిపిండి, మొదలగు దినుసులు హెల్త్ సూపర్వైజర్ శశికళ రోగులకు ఉచితంగా అందచేశారు. డాక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి మందులు బాగా పనిచేయాలంటే మంచి ఆహారం అవసరమని ,క్రమం తప్పకుండా వాడుట వలన ,పోషకాహారం తీసుకోవడం వలన , బీడీ,సిగరెట్లు,మద్యపానం లాంటి దుర్లవాట్లకు దూరంగా ఉండుటవలన త్వరగా నయం చేయవచ్చునని తెలిపారు. కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, టి. బి సూపర్వైజర్ నాగుల నాయక్, హెల్త్ సూపర్వైజర్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవటంలో పట్టపగలే చోరీ

సిద్ధవటం నవంబర్ 12 ప్రభాతవార్త

పట్టపగలే ఇండ్లలోకి చొరబడి తలుపుల తాళాలు పలగగొట్టి సినిమా పక్కిలో చోరీ జరిగిన ఘటనపై సిద్ధవటం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మండల కేంద్రమైన సిద్ధవటంలోని నలంద నగర్‌లో నివాసమున్న చాటగుంట రవి బాబు గృహంలో మంగళవారం పట్టపగలే ఇంటికి తాళం వేసి ఉండగా పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు నగలు చోరీ చేయడంతో ప్రజలు భయబ్రాంతులకు గురయ్యారు. బాధితుడు రవి చెప్పిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తన భార్య ఉద్యోగరీత్యా అట్లూరులో విధులు నిర్వహించేందుకు మంగళవారం ఉదయం బయలుదేరి వెళ్లిందన్నారు. తాను గ్రామంలోని ఎగువపేటలోని సొంత ఫోటో స్టూడియోకు ఇంటికి తాళం వేసి వెళ్లానని తిరిగి మధ్యాహ్నం 9వ తరగతి చదువుతున్న తన కుమార్తెను భోజనం కోసం ఇంటికి తీసుకొని రాగా తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచి ఉండడంతో భయబ్రాంతులకు గురయ్యానన్నారు. దాచుకున్న విలువైన బంగారు వస్తువులు చోరీ చేశారన్నారు. పోలీసులు విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు సిద్ధవటం పోలీస్ స్టేషన్లో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి విచారిస్తున్నామని తెలిపారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఔదార్యం



తొండూరు, నవంబర్ 12 ప్రభాతవార్త :

గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పట్ల పూర్వ విద్యార్థులు చిత్తశుద్ధితో ముందుకు వచ్చారు. ఇటీవల 1994-1995 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో ప్రోగు చేసిన రూ.50,000 చెక్కును, 2003-2004 బ్యాచ్ విద్యార్థులు రూ.25,000 చెక్కును ఈ రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేజు సుబ్బారెడ్డి అందజేశారు. పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధి పట్ల అందరిలో సానుకూల వాతావరణం నెలకొన్నది. పాఠశాల అభివృద్ధి కోసం తోడ్పాటు అందించిన పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయ వర్గం హృదయపూర్వక అభినందనలు తెలిపింది.

## ప్రభుత్వ సంస్థల పనితీరుపై అవగాహన

సిద్ధవటం నవంబర్ 12 ప్రభాతవా



స్థానిక ప్రభుత్వ సంస్థల పనితీరుపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ టి సునీత తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం జరిగిన ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హెడ్మాస్టర్ టి సునీత మాట్లాడుతూ గ్రామపంచాయతీలు దేశానికి పట్టుకొమ్మలని వాటి నిర్మాణం విధుల గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవడం తప్పనిసరి అని ప్రతి గ్రామంలో పారిశుధ్యం నీటి సరఫరా 15వ ఆర్థిక సంస్థల నిధులు జనన మరణ , ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు మొదలైన వాటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

బద్వేలు, నవంబర్ 12, ప్రభాతవార్త




ఈనెల 10వ తేదీన ఢిల్లీ మహానగరంలో ఎర్రకోట పక్కనే జరిగినటువంటి బాంబు పేలుడు కేసులో ప్రాణాలు కోల్పోయిన 12 మంది మృతికి కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఉగ్రవాద చర్యలను పసిగట్టడంలో కేంద్ర నిఘా ప్రభుత్వం, హోం శాఖ పూర్తిగా వైఫల్యం చెందిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఉగ్రవాద చర్యలను నిరసిస్తూ సమావేశంలో వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యొక్క నిఘా సంస్థలు ఎందుకు పసిగట్ట లేకపోతున్నాయో కేంద్ర ప్రభుత్వం పెద్దలు సమాధానం చెప్పాలన్నారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో పలువురు సిపిఐ ఎం.ఎల్ నాయకులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతర రోడ్డు పనులు

లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 12, ప్రభాత వార్త



రూ.2.80 కోట్లతో రవీంద్రనగర్ మర్రిమాను నుంచి గంగమ్మ జాతర యనమల వాండ్లపల్లి వరకు తారు రోడ్డుకు నివేదిక పంపించామని పంచాయతీరాజ్ డిఇ రవీంద్రారెడ్డి తెలిపారు. బుధవారం గంగమ్మ జాతర రోడ్డును ఆయన పరిశీలించారు. చౌటపల్లి గ్రామంలో ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా చౌటపల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాయలసీమలోనే తలమానికంగా ఉన్న గంగమ్మ జాతర మార్చి నెలలో అత్యంత వైభవంగా జరుగుతుందని ఈ జాతరకు పది లక్షల పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. డిఈ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్‌వి రోడ్డు నుంచి యనమల వాండ్లపల్లి వయా గంగమ్మ జాతరకు రోడ్డు అంచనాలు వేశామని తొందరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ సందీప్ పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ చేపడుదాం

లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 12, ప్రభాతవార్త




అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నీటి సంరక్షణను చేపడుదాం నీరును వృధా చేయకుండా అరికడదామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ లో భాగంగా బుధవారం ఏపీ మోడల్ స్కూల్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి కొత్తపల్లి గ్రామంలో నీటి సంరక్షణ నీరు వృధా నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి ఇళ్లల్లో నీళ్ల వృధా కాకుండా అరికట్టాలని అలాగే ప్రభుత్వం ఇస్తున్న కుళాయిలు నీరు పైపులు వాటర్ ట్యాంకులు లీకేజ్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జల సంరక్షణకు తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరాల రమేష్ ఉపాధ్యాయులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలని మంత్రికి ఫిర్యాదు

తంబళ్లపల్లె నవంబర్ 12 ప్రభాతవార్త ః



మండలంలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎం ఈ పార్క్ కోసం కేటాయించిన పేదల భూములకు న్యాయం చేయాలని టిడిపి సీనియర్ నాయకుడు రెడ్డికోట బిఎంఆర్ మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు చేశాడు. బుధవారం ఆయన అమరావతిలో మంత్రితో కలిసి ఏపీఐఐసీకి కేటాయించిన 20 ఎకరాల భూమి గత 50 ఏళ్లుగా పేదలు సాగు చేసుకుంటున్నారని నేడు ఆ భూములకు రికార్డులు లేవని అధికారులు చెప్తున్నారని ఆ భూములనే నమ్ముకున్న అణగారిన వర్గాల రైతులు నష్టపోతున్నారని వివరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇప్పటికైనా ప్రజాదరణ కలిగి ప్రజల కోసం సేవ చేసే నాయకుడిని ఇన్చార్జిగా నియమించాలని కోరారు. స్పందించిన త్వరలో సరైన నిర్ణయం తీసుకుంటామని ఆయనకు హామీ ఇచ్చారు.

## వైద్య విద్య ప్రైవేటీకరణతో ప్రజా ఉద్యమం

ప్రొద్దుటూరు, నవంబర్ 12 ప్రభాతవార్త



వైద్య విద్య ప్రైవేటీకరణతో కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నదని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. బుధవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మైదుకూరు రోడ్డు అన్వర్ థియేటర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుంచి టిబి రోడ్డులోని తహసీల్దార్ ఆఫీసు వరకు వైఎస్ఆర్సీపీ నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ సాగింది. అనంతరం తహసీల్దార్ ఆఫీసు లో ఆర్ఐ కి మెడికల్ కాలేజ్ లు ప్రవేటీకరణ ఆపాలని వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ చేసి కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత చర్యలపై గవర్నర్‌కు అందజేస్తామని తెలిపారు.

## ర్యాలీకి తరలి వెళ్లిన వివేకానంద నగర్ వాసులు

ప్రొద్దుటూరు నవంబర్ 12 ప్రభాతవార్త



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ తీసుకున్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ పూర్తి చేసి మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో బుధవారం జరిగే భారీ ర్యాలీలో పాల్గొనేందుకు వైసిపి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్లదేసి జంగమయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జంగమయ్య యాదవ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కారణంగా పేద విద్యార్థులు నష్టపోతారని వైద్య విద్య పెను భారం అవుతుందని స్పష్టం చేశారు కావున కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వనం చిన్న గంగాధర్ పాల్గొన్నారు.

## గ్రామాలలో రబీ పొలం పిలుస్తోంది

మైదుకూరు, నవంబర్ 12, ప్రభాతవార్త:



మండలంలోని శెట్టివారిపల్లె, కేశిలింగాయ పల్లె గ్రామాలలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు గ్రామాల్లో సాగు చేసిన పంటల స్థితిగతుల గురించి చర్చించారు. ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ మరియు పీ ఎం కిసాన్ పథకాల గురించి అర్హులు మరియు అనర్హులు ఎలా అవుతారు అనే దాని గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏ.పి.ఎం.ఐ.పి నుండి సిద్ధారెడ్డి మాట్లాడుతూ డ్రిప్పు,స్ప్రింక్లర్లు వాటికి సంబంధించిన సబ్సిడీ వివరాలు మరియు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి అని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి ఇ. బాల గంగాధర్ రెడ్డి, ఏ.పి.ఎం.ఐ.పి సిద్ధారెడ్డి, సెరికల్చర్ అధికారి గుర్రప్ప, వ్యవసాయశాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మండల గ్రామాలలో క్లీన్ అండ్ గ్రీన్ పైన శిక్షణ

మైదుకూరు, నవంబర్ 12, ప్రభాతవార్త:

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సభా భవనం నందు సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతి కార్యదర్శులకు 13.11.2025 వ తేదీన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. అంతేకాకుండా 14.11.2025 వ తారీఖున మండల రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లకు మరియు గ్రీన్ గార్డ్ లకూ వి.ఓ.ఏ లకు అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఎస్.హెచ్.జి మెంబర్లకు శిక్షణ మండలంలోని అన్ని గ్రామాల కు క్లీన్ అండ్ గ్రీన్ పైన శిక్షణ ఉంటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రైవేట్ పరం చేస్తే ఉద్యమం ఉధృతం.

తంబళ్లపల్లె నవంబర్ 12 ప్రభాతవార్త ః



కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేట్ పరం చేయాలని చూస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని తంబళ్లపల్లె ఎంపీపీ శ్యామలా కోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చౌడేశ్వర లు హెచ్చరించారు. బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లి వైయస్సార్ సర్కిల్ నుండి వందలాదిమంది వైకాపా నాయకులు, కార్యకర్తలు ఊరేగింపు గా పాత బస్టాండు, పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేసే అంశాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలతో డివిజన్ నుండి జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయి వరకు నిరసన లు చేపట్టి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల స్థాయి వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు

కడప కార్పొరేషన్ నవంబర్ 12 ప్రభాత వార్త:



ఉర్దూ టీచర్ షేక్ గౌసున్నిసా బేగం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫారుక్ చేతుల మీదుగా అందుకున్నారు. బుధవారం విజయవాడలో తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ, మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భారతరత్న మోలానా అబుల్ కలాం ఆజాద్ 139 వ జయంతి ఉత్సవాలను, జాతీయ విద్యా దినోత్సవంను పురస్కరించుకొనీ నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తిలో గత 24 సంవత్సరాల నుండి సేవలందిస్తున్నందుకు కమలాపురం పెద్దచెప్పల్లి ఎంపీపీ ఉర్దూ స్కూల్ లో పని చేస్తున్న ఎస్ జి టి ఉర్దూ టీచర్ షేక్ గౌసున్నిసా బేగంకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫారుక్ అందించారు. అవార్డు రావడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## 14 నుంచి జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

వేంపల్లి :నవంబర్ 12:(ప్రభాత వార్త)

ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చక్రాయపేట శాఖ గ్రంధాలయ అధికారి రాజశేఖర్ అన్నారు. 14న పిల్లల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంధాలయ పితామహులకు నివాళి, 17న వ్యాసరచన పోటీలు, 18న చిత్రలేఖన, 19న మహిళా దినోత్సవం, 20న వారోత్సవ ముంగిపు వేడుకలతో పాటు గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఈ వారోత్సవాల్లో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీ

మైదుకూరు, నవంబర్ 12, ప్రభాతవార్త:



వైసిపి పిలుపు మేరకు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి నేతృత్వంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ విద్యార్థులు, యువత, వైయస్ఆర్‌సిపి నాయకులు, పట్టణంలోని అంకాలమ్మ గుడి దగ్గర నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ చేస్తూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఆంధ్ర యువతకు ఆశాదీపమైన మెడికల్ కాలేజీలను తన స్వప్రయోజనాలకోసం బినామీలకు ధారాదత్తం చేయాలని చూస్తున్నాడని నిప్పులు చెరిగారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం నిర్ణయానికి స్వస్తి పలికి ప్రభుత్వం నిర్మించకుంటే వైయస్ఆర్ సీపీ నేతృత్వంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రఘురామిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పట్టణ, మండల కన్వీనర్‌లు, ఎంపీపీలు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు రాష్ట్రస్థాయి నాయకులు, మండల జోన్ అధ్యక్షులు, విద్యార్థులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్యాంపు ఆఫీస్‌లో సమస్యలపై వినతి

సుండుపల్లె, నవంబర్ 12, ప్రభాతవార్త




పలు సమస్యలపై ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇచ్చిన రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నేత రామా శ్రీనివాస్. ఆయన మాట్లాడుతూ కడప బెంగళూరు వయా రాయచోటి మదనపల్లి మీదుగా ఆయా ప్రాంతాల ప్రజలందరి సౌకర్యార్థం రైల్వే పనులు, జిల్లా కేంద్రం రాయచోటి నుంచి రాజంపేట వరకు మరియు రాయచోటి నుండి సుండుపల్లి మీదుగా రాయవరం పింఛ వరకు అర్ధాంతరంగా ఆగిపోయిన రెండు వరుసల రహదారుల పనులను ప్రారంభించాలాని కోరారు. సుండుపల్లి మండల కేంద్రము అగ్రహారం నుండి సామిసేని గడ్డ హరిజనవాడ మరియు గిరిజనవాడ వరకు వయా 7 గ్రామాల ప్రజలందరికీ రాకపోకల రహదారి పనులు తక్షణమే చేపట్టాలని వేడుకున్నారు. సుండుపల్లె తాసిల్దార్ మరియు సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శాశ్వత బిల్డింగ్ నిర్మించుకొనుటకు స్థలంకేటాయించి నిర్మాణంచేపట్టాలని, పింఛ ప్రోజెక్టు దిగువన ఉండే ముదుంపాడు, పెదినేనికాలువ, మాచ్చిరెడ్డిగారిపల్లి, రాయవరం తదితర గ్రామపంచాయతీ పరిధిలోని లోలెవల్ బ్రిడ్జీలను హైలెవల్ బ్రిడ్జీలుగా మరియు వాటికి రక్షణ గోడలు నిర్మించాలన్నారు.

## మర్రికుంటపల్లెలో రీ సర్వే వేగవంతం

కలికిరి, నవంబరు 12, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో తహసీల్దార్ హరికుమార్ ఆదేశాలతో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణారెడ్డి పర్యవేక్షణలో రీ సర్వే ముమ్మరంగా జరుగుతోంది. బుధవారం పంచాయతీలోని గ్రామాల్లో రీ సర్వే బృందాలు గ్రామాల్లో పర్యటించి రైతుల భూములను రీ సర్వే చేశారు. పంచాయతీలో ఇప్పటికే 2500 ఎకరాలు భూములను రీ సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేపై మండల సర్వేయర్ రెడ్డప్ప సర్వే బృందానికి సలహాలు, సూచనలు ఇస్తూ సర్వే వేగవంతంగా జరిగేందుకు సిబ్బందికి ఆదేశాలు ఇస్తున్నారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణారెడ్డి రైతుల సంబంధించిన రీ సర్వే నిర్వహించే ముందు రైతులకు నోటీసులు ఇచ్చి వారు తమ భూముల వద్దకు వచ్చిన తరువాత రీ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు దీంతో మర్రికుంటపల్లె పంచాయతీలో రీ సర్వే వేగవంతంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, రైతులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఎట్టకేలకు వేతనాలు జమ

- వార్తా ప్రభావం

కలికిరి, నవంబరు 12, ప్రభాతవార్త:

కలికిరి ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నకార్మికులకు ఎట్టకేలకు కాంట్రాక్టర్ వేతనాలను కార్మికుల ఖాతాలకు జమ చేయడం జరిగింది. కార్మికులకు వేతనాలు అందకపోవడంపై వార్త మినీలో కార్మికులకు వేతనాలు అందడం లేదని వార్తలు ప్రచురితమయ్యాయి. అలాగే ఇటీవల కలికిరి ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన అన్నమయ్య జిల్లా జీసీహెచ్ఎస్ డా.ఆంజనేయులు కూడా కార్మికులు వేతనాలు అందకపోవడంపై మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన జీసీహెచ్ డా.ఆంజనేయులు కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వై. పవన్‌కుమార్‌లు ఫోన్‌లో కాంట్రాక్టరుతో మాట్లాడారు. దీంతో స్పందించిన కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు వారి అకౌంట్‌లో జమ చేయడం జరిగింది. దీంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

## పూల సాగులో రైతులకు శిక్షణ

పెండ్లిమర్రి, నవంబరు 12, ప్రభాతవార్త:



ఉద్యానశాఖ కడప వారి ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ రైతులకు పూల సాగులో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి శిక్షణా కార్యక్రమాన్ని మండలంలోని వెల్లటూరు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానాధికారి సతీష్, మండల ఉద్యాన అధికారి రెడ్డయ్య, కేవీకే శాస్త్రవేత్త మానస, మండల వ్యవసాయాధికారి మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ నాణ్యమైన నారు, ప్రకృతి వ్యవసాయం, మార్కెటింగ్, రైతు ఉత్పత్తిదారులు గురించి అవగాహన కల్పించారు. అలాగే శాస్త్రవేత్త శిలీంధ్ర నాశనులైన ట్రయిఖోవుడెర్మా సూడోమోనస్ వాడకంపై అవగాహన కల్పించారు. చామంతిలో జీవన ఎరువుల యొక్క ఉపయోగాలు మరియు వాడే విధానం తెలిపారు. అలాగే జీవ నియంత్రణ పద్ధతులతో పురుగు, తెగుళ్ల నియంత్రణను విశదీకరించారు. చామంతిలో మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా హార్మోన్లను ఉపయోగించి పూతను కొన్ని రోజులు ముందుకు, కొన్ని రోజులు ఆలస్యం ఎలా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్ , నవంబర్ 12, ప్రభాతవార్త

స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒకరు, అన్వర్ థియేటర్ ఆవరణలో మరొకరు గుర్తు తెలియని యాచకులు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి మూడు రోజులు గడిచినా బంధువులు ఎవరు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మేవహెల్ప్యు ఫౌండేషన్ మోరే లక్ష్మణరావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ను పోలీసులు, పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అశోక్, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు మరియు ప్రసన్న, సురేష్, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.



# అమరావతికి లక్ష కోట్లు ఖర్చు చేసేవారు.. ఆరోగ్యం కోసం 5వేల కోట్లు ఖర్చు చేయలేరా?



వైసీపీ ర్యాలీలో మాట్లాడుతున్న ఎంపీ మేడా రఘునాథరెడ్డి

**రాజంపేట, నవంబర్ 12 ప్రభాతవార్త**

అమరావతి నిర్మాణం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసే ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ఐదు వేల కోట్లు ఖర్చు చేయలేదా అని వైసిపి సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి ప్రశ్నించారు. పెద్దల కోసమే ప్రైవేటీకరణ చేస్తున్నారని ,ఇది దుర్మార్గమైన నిర్ణయం అని మేడా మండిపడ్డారు. బుధవారం రాజంపేటలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ"కోటి సంతకాల సేకరణ" ప్రజా ఉద్యమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించింది. రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీకి వైకాపా శ్రేణులు భారీగా తరలి వచ్చాయి. స్థానిక ఆర్ అండ్ బి అతి గృహం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయంవరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీలు 12 వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం పనులు ప్రారంభించారని, 8 కాలేజీలు దాదాపు అయిపోయాయని, 5000 కోట్లు ఖర్చు చేస్తే అవి కూడా పూర్తయితాయని పేదలకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయం తీసుకోవడం మంచిది కాదన్నారు. మెడికల్ కళాశాలపై వైసీపీ చేస్తున్న ఉద్యమం పార్టీ కోసం కాదని ప్రజల కోసం అని స్పష్టం చేశారు. ప్రజా. సంక్షేమం అంటే ప్రధానంగా ఆరోగ్యమేని, ఇది వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా జరిగిందన్నారు. కోటి సంతకాల ఉద్యమం తర్వాత రాష్ట్ర గవర్నర్ను వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని వివరిస్తామన్నారు. ఎంపీలమంతా కలిసి రాష్ట్రపతికి కూడా నివేదిస్తామన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటుకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఎంపీ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు మెడికల్ కళాశాల నిర్ణయం దుర్మార్గమైన విషయమని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి, చొప్ప ఎల్లారెడ్డి, మేడా విజయభాస్కర్ రెడ్డి, గాలివీటి మదన్మోహన్ రెడ్డి, ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో
# లక్ష దీపోత్సవాన్ని జయప్రదం చేయాలి

**బద్వేలు, నవంబర్12, ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో కార్తీకమాసం పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం ఆర్యవైశ్యవర్తక సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి సుబ్బారావు, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు, ఆర్యవైశ్య మహిళా మండలి ఉపాధ్యక్షురాలు దేవతలిలలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవిలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా వాసవిమాత సన్నిదిలో నిర్వహిస్తున్న కార్తీక లక్షదీపోత్సవ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు పాల్గొని అమ్మవారిశాలలో దీపాలను వెలిగించి అమ్మవారి, మహా శివుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలి



నిరసన చేస్తున్న వైసిపి నాయకులు

**పీలేరు నవంబర్ 12 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి తెలిపారు. బుధవారం మెడికల్ కాలేజీల ప్రయివేటీ కరణను వ్యతిరేకిస్తూ పీలేరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డీటీ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు అన్యాయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ పేరుతో పది కొత్త వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేయాలని నిర్ణయించడం సమంజసం కాదని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒకేసారి 17 వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వీటిలో ఏడు కళాశాలల నిర్మాణం పూర్తైందని, వాటిలోని 5 కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లు కూడా ప్రారంభం అయ్యాయని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లుతూ ప్రయివేట్ పరం చేయడానికి ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ఒక్కో వైద్య కళాశాల 50 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా ఎకరా రూ.100కే ప్రైవేటుకు దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ ఆలోచనలతో పేదలకు ఉచిత వైద్యసేవలు, మెడికల్ సీట్లు అందని ద్రాక్షగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి చేసి అన్నింటినీ ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సుధీర్రెడ్డి, డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, నల్లారి తిమ్మారెడ్డి, రాహుల్ చక్రవర్తిరెడ్డి, ఎంపీపీ కంభం సతీష్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీలు ఎ.టి. రత్నశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్లు దండు జగన్మోహన్రెడ్డి, రమేష్ రెడ్డి, శివారెడ్డి, ముక్తియార్, కమలాకర్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, నాయకులు మహితా ఆనంద్, చక్రధర్, భానుప్రకాష్ రెడ్డి, చంద్రారెడ్డి, అమరనాథ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, లోకనాథరెడ్డి, లక్ష్మీ, షాకీర్, ఆబీద్, నరేష్, మునీర్, నాగరాజమ్మ, షఫూరా, ఉదయ్ కుమార్, చిన్నయల్లప్ప, కాలనీచిన్న, సునీల్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, నారేవెంకటరమణార రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా చెన్నకేశవుని చక్రస్నానం



**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని కుర్నూతల గ్రామం దేవలంపల్లిలో వెలసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నాలుగవ రోజు ఉదయం అర్చకులు నారాయణస్వామి వారి బృందం చే ప్రాతఃకాలపూజ, పురుషసూక్త, నవగ్రహ, సుదర్శన, శ్రీ మహావిష్ణు సహస్రనామ హెమములు మరియు చక్రస్నానం చక్రస్నానం వైభవంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీవారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు అంతకు ముందు తెల్లవారుజామున 3 నుండి 6 గంటల కు ఆలయంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహానికి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు 13వ తేదీ ఉదయం శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు ఈ కార్యక్రమంలో యోగాంజనేయులు రమణారెడ్డి ఉభయ దారులు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యుమోనియా రహిత బాల్యం కోసం కృషి చేద్దాం



తల్లులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఉషశ్రీ

**పీలేరు నవంబర్ 12 ప్రభాతవార్త:**

న్యుమోనియా వ్యాధి రహిత బాల్యాన్ని ఆశిస్తూ సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా వ్యాధినిరోధక టీకాలు నిర్వహణ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. బుధవారం ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా పీలేరు మండలం, గూడరేవుపల్లెలో తల్లులకు "బాల్యానికి న్యుమోనియా వద్దు" అనే అంశంపై ఉషశ్రీ అవగాహన కల్పించి తల్లులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ పిల్లల్లో జ్వరం, వేగంగా శ్వాసతీసుకోడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఆకలి మందగించడం వంటివి న్యుమోనియా వ్యాధి లక్షణాలు కావచ్చని, వీటిని నిరక్ష్యం చేయకుండా వైద్య నిపుణులను సంప్రదించాలని తల్లులు, గర్భవతులకు సూచించారు. న్యుమోనియా పిల్లల్లో చాలా ప్రమాదమైందని, చేతుల శుభ్రత లోపం, తక్కువ బరువుతో జననం, గాలి కాలుష్యం, పోషకాహారలోపం, 05 సంవత్సరాల లోపు పిల్లలు న్యుమోనియాకు సులభంగా గురవుతారని చెప్పారు. పిల్లలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టడం వల్ల సమతుల్య పోషకాహారం, సురక్షితనీరు, నిర్దేశించిన సమయానికి టీకాలు, ఇవ్వడం వల్ల న్యుమోనియా రాకుండా పిల్లల్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలుపుల పిహెచ్సి ప్రధాన విద్యాధికారిని డాక్టర్ శ్రీగిరీష, పర్యవేక్షణ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ ప్రధానం




గోల్డ్ మెడల్ అందుకుంటున్న దృశ్యం

**వీరపునాయునిపల్లి నవంబర్ 12, ప్రభాత వార్త:**

వీరపునాయనపల్లి మండలంలోని గోనుమాగులపల్లె గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబానికి చెందిన నరెడ్ గంగిరెడ్డి, ప్రసన్న లక్ష్మిప్రసన్న, దంపతులకు చెందిన కుమార్తెనరెడ్డి, ఐశ్వర్య అనే విద్యార్థి కర్నూల్ లోనే రాయలసీమ యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్2024 సంవత్సరంలో పూర్తి చేసింది ఈ విభాగంలో ఈ అమ్మాయి యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్ మెడలో సాధించింది, బుధవారం యూనివర్సిటీ కాన్వెషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. కొంతమంది విద్యార్థులకు ఆయన గోల్డ్ మెడల్ ప్రధానోత్సవం చేశారు మరి కొంతమందికి యూనివర్సిటీ బీసీ శ్రీ బసవ రావు ప్రధానం చేశారు ఈ సందర్భంలో ఈ అమ్మాయికి యూనివర్సిటీ బీసీ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రధానం చేసినట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు

# ఎన్నారై ఆర్పిఎఫ్ అధ్యక్షునిగా కళ్యాణ్

**రాజంపేట, నవంబర్12 ప్రభాతవార్త**



రాజంపేటకు చెందిన మర్రి కళ్యాణ్ కుమార్ను ఎన్నారై కువైట్ రాయల్ పీపుల్స్ ఫ్రెండ్ అధ్యక్షునిగా కేంద్ర కమిటీ బుధవారం ప్రకటించింది. మర్రి కల్యాణ్ కుమార్ గతంలో ప్రస్తుతం ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. రాజంపేటలో జరిగిన శ్రీ కృష్ణదేవరాయల విగ్రహా ఆవిష్కరణలో ఈయనది కీలక పాత్ర. సమస్యల పరిష్కారం పోరాటం, సేవా కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారు. ఈ బాధ్యతను అంకిత భావంతో నెరవేర్చాలని వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు రాయల్ పీపుల్స్ ఫ్రంట్ రెడ్డిశేఖర్ రాయల్ తిరుమలశెట్టి నియామక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తను ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రియాశీలకంగా పనిచేసి బాధ్యత నిర్వహిస్తానని ఈ సందర్భంగా మర్రి కళ్యాణ్ పేర్కొన్నారు.

# జాతీయ ఉపాధిహామీపై సమీక్ష సమావేశం

**నిమ్మనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :**



నిమ్మనపల్లె మండలంలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీపై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిఓ రమేష్ మాట్లాడుతూ కూలీలు తక్కువుగా ఉన్నందున లేబర్ చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. ప్రతి కూలీకి జాబ్కార్డు కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రమేష్బాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేక్వాండో పోటీలకు కుసుమిత



కుసుమితను అభినందిస్తున్న హెచ్ఎం దుర్గరాజు

**చిట్వేలి, నవంబర్ 12, ప్రభాతవార్త:**

రాష్ట్రస్థాయి టేక్వాండో పోటీలకు తమ విద్యార్థిని పసుపుల కుసుమిత ఎంపికైనట్లు ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.దుర్గరాజు తెలిపారు. బుధవారం తాను మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఈ నెల 9న జరిగిన సబ్ జూనియర్ విభాగంలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి టేక్వాండో పోటీలకు ఎంపికైందన్నారు. క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే క్రీడల్లో రాణించడం చదువుతోపాటు అలవర్చుకోవాలని హెచ్ ఎం దుర్గరాజు విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని ఎంపిక పట్ల సంతోషం వ్యక్తపరుస్తూ అధ్యాపక సిబ్బంది కుసుమితను, శిక్షణ ఇచ్చిన ఎస్వీకే స్పోర్ట్స్ అకాడమీ శివాజీ మాస్టర్ ను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పసుపుల రాజశేఖర్, సుహాసిని, రమాదేవి తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం



**మదనపల్లెక్రైమ్, నవంబర్ 12 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మదనపల్లెలోని జ్ఞానంబిక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైనట్లు ఎమ్మెల్యే షాజహాన్ భాష, జ్ఞానాంబికా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాటకుండా గురు ప్రసాద్ లు తెలిపారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు 540 మంది అభ్యర్థులు హాజరు కాగా, వారిలో 280 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని, అన్ని కంపెనీల ఇంటర్వ్యూలలో పాల్గొని ఉద్యోగాలు పొందడం ద్వారా తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్ గురు ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కరించడం కోసం ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఉద్యోగాలు సాధించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, జిల్లా జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి దోణప్ప, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అదనపు నైపుణ్య అభివృద్ధి అధికారి అరీఫ్, జిల్లా ప్లేస్మెంట్ అధికారి వెంకటేష్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమంతో దద్దరిల్లిన పులివెందుల





**పులివెందుల నవంబర్ 12 ప్రభాత వార్త :**

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ఉద్యమంతో పులివెం దుల దద్దరిల్లింది. వేల మందితో ర్యాలీగా పులివెందుల పురవీధుల వెంట వైకాపా శ్రేణులు తరలివెళ్లి ఆర్డీవో కార్యాలయంలోని ఏవో రవీంద్రనాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వైకాపా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలకు సుమారు 13 వేల 500 కోట్ల రూపాయలతో ప్రారంభించగా ఇప్పటికే 8500 కోట్లతో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయని మిగిలిన పది కాలేజీలకు 5000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే కాలేజీలు పూర్తవుతాయని ఆయన తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రవేట్ పరం చేసిందని దీంతో అటు విద్యార్థులకు గాని, ఇటు పేదలకు వైద్యం అందదన్నారు. పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై పాత బస్టాండ్ , వైయస్సార్ సర్కిల్ మీదుగా ఆర్డీవో కార్యానికి చేరుకొని అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవో రవీంద్రనాథ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పులివెందుల ప్రధాన రోడ్లన్నీ వైకాపా జెండాలతో వైకాపా శ్రేణులతో జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సతీష్ కుమార్ రెడ్డి, వైకాపా మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, తొండూరు మండల వైకాపా ఇన్చార్జి వైయస్ మదన్ మోహన్ రెడ్డి, నాగేళ్ల సాంబశివారెడ్డి, వేల్పుల రాము, కౌన్సిలర్లు వైకాపా నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సైకిల్ పోలో పోటీలకు...



**నందలూరు, నవంబర్12 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు లో అక్టోబర్ నెల 30వ తేదీన జరిగిన రాష్ట్ర స్థాయి సైకిల్ పోలో ఎంపికలలో ఆడపూరులోని అంబేద్కర్ గురుకుల కళాశాల బాలికలు ప్రతిభను చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ హైమావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ కళాశాలలో జూనియర్ బైపిసి చదువుతున్న అనూష, ప్రవల్లిక, జూనియర్ ఎంపీసీలో చదువుతున్న దివ్యజ ఎంపిక అయ్యారని తెలిపారు. వీరు నవంబర్ 15 నుండి 18 వరకు రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే ఫెడరేషన్ కప్స్ లో పాల్గొంటారని తెలిపారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆధ్యాపక బృందం, విద్యార్థులు అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీలలో సైకిల్ పోలో జిల్లా ప్రెసిడెంట్ ఎర్రన్న పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో విద్యార్థులు ప్రతిభ




**రామసముద్రం,నవంబర్ 12 ప్రభాతవార్త**

విజయనగరం జిల్లాలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల్లో బాలికల విభాగం బాలుర విభాగాల్లో పోటీలు జరగగా ఉమ్మడి చిత్తూరు బాలికలజట్టు 3వస్థానం సాధించడంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల లో చదువుతున్న బి. సుకన్య ఖో ఖో ఆటలో జట్టులో కీలక పాత్ర పోషించడంలో మట్లవారిపల్లె జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ నాయుడు వ్యాయామ ఉపాధ్యాయులు పార్థసారధి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఏం రాజు బాగున్నావా..
## చిన్నమండెం హెలిపాడ్ వద్ద సీఎం

**రాజంపేట, నవంబర్ 12 ప్రభాతవార్త**



రాజంపేట నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్రాజు వినతిపత్రం అందజేశారు. రాయచోటి నియోజకవర్గం పర్యటనకు వచ్చిన సీఎంను చిన్నమండెం హెలిపాడ్ వద్ద జగన్మోహన్ రాజు సీఎంను కలిశారు. రాజంపేట మండలంలో 2021 సంవత్సరంలో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మాణం చేసేందుకు రెండు నెలల క్రితం ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ మధ్యంతర నివేదిక అందజేసిందని,పాత కాంట్రాక్టర్ ప్రభుత్వం అనుమతి ఇస్తేనే పనులు ప్రారంభిస్తామని చెప్పారనీ, నెలాఖరునాటికి సీజన్ ముగుస్తున్నందు వల్ల ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని సీఎంను కోరారు వినతిపత్రంలో కోరారు. ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశారని, అయితే ఆయకట్టుకు నీరందించేందుకు కాలువలు నిర్మాణం జరగలేదన్నారు. దీనివల్ల ఆయకట్టు రైతులకు సాగునీరు ఇవ్వలేకపోతున్నామని,కాలువల నిర్మాణం పనులు చేపట్టి సుండుపల్లె, వీరబల్లి మండలాలను సస్యశ్యామలం చేయాలని కోరారు.రాజంపేట పట్టణానికి సమీపంలోనే వెళుతున్న కడప రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేను కలుపుతూ రాజంపేట కు రింగ్ రోడ్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో 50 ఏళ్ల క్రితం గ్రామపంచాయతీ హయాంలో నిర్మించిన డ్రైనేజ్ వ్యవస్థ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, వర్షం వస్తే డ్రైనేజీ కాలువలు పొంగి రోడ్లమీద ప్రవహిస్తున్నాయని, దీని వల్ల పారిశుద్ధ్య సమస్య కూడా ఏర్పడుతోందని, అందువల్ల కొత్తగా రాజంపేట మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్టలో ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించే శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని టిటిడి ద్వారా త్వరగా పునరుద్ధరించి ఆయకట్టు భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. రాజంపేటలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేసి పరిశ్రమలు స్థాపించినట్లైతే గల్ఫ్ దేశాలకు వెళ్లకుండా నిరుద్యోగులకు ఇక్కడే ఉపాధి చూపించిన వారం అవుతామని సీఎంకు వివరించారు.

# నేడే ఏఎంసి ఛైర్మెన్ ప్రమాణస్వీకారం

**నిమ్మనపల్లె, నవంబర్ 12 ప్రభాతవార్త :**




మదనపల్లె మార్కెట్యార్డు పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రజలు రావాలని నిమ్మనపల్లె మండలం జనసేనపార్టీ అధ్యక్షులు ప్రదీప్సింగ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె టమోటామార్కెట్ యార్డుకు రూతన పాలకమండలి వర్గం ఈనెల 13న ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు. జనసేన పార్టీకి చెందిన జంగాల శివరామ్ మదనపల్లె మార్కెట్యార్డు ఛైర్మెన్గా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా మంత్రులు నాదేండ్ల మనోహర్, సత్యకుమార్, రామ్ప్రసాద్రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్బాషా, జనసేన పార్టీ జిల్లా ఇన్చార్జ్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ కోకన్వీనర్ రాందాస్చౌదరి ముఖ్య అతిధులుగా పాల్గొంటారన్నారు.






# లంకమలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

**బద్వేలు అర్బన్, నవంబర్ 12, ప్రభాతవార్త**

లంకమల రామలింగేశ్వర ఆలయ పరిసర ప్రాంగణంలో మౌలిక వసతులు కల్పించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. బుధవారం తన పార్టీ కుటుంబ సభ్యులతో ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంకమల ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని, మహాశివరాత్రి రోజులలోనే కాకుండా శ్రావణమాసం, కార్తీక మాసాలలో పాటు, వర్షాలు పడిన ప్రతి సందర్భంలోనూ జలపాతాలను అస్వాదించటానికి, పకృతి అందాలను తిలకించటానికి, జన సందర్శన ఎక్కువైందని, ఈ ప్రాంతానికి వస్తున్న ప్రజలకు కనీస అవసరమైన విద్యుత్తు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, రహదారిలోని వంకలపై వంతెనలు, తదితర మౌలిక వసతుల కల్పనకు నోచుకోలేదని, ప్రభుత్వాలు, దేవాదాయ శాఖ వారు ఈ ప్రాంతాన్ని పర్యాటికంగా అభివృద్ధి చేయాలని, అయన కోరారు. సహజ సిద్ధంగా ఏర్పడిన ఎత్తైన జలపాత అందాలను సందర్శించడానికి, అందులో తక్కువ సంఖ్యలో తిరగటానికి వెసలు బాటయితే! నీటిపై తేలాడే తేప్పలను లైఫ్ జాకెట్లు, ట్యూబులు, గజ ఈతగాల్ల సంరక్షణలో ఏర్పాటు చేయగలిగితే అందులో తిరగటానికి ఆ మధురానుభూతిని ఆస్వాసించడానికి అక్కడికి వచ్చే సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, అయన వివరించారు. అలాగే మరుగుదొడ్లు లేని కారణం చేత మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సహజ సిద్ధంగా ప్రవహించే నీరు కలుషితం అవుతుందని, అక్కడే తలనీలాలు సమర్పించే వారు, స్నానాలు చేసేవారు, మల విసర్జన చేస్తున్నారని, ఇలాంటివి తీవ్ర అనారోగ్యాన్ని తెచ్చి పెడతాయని, ఆలాంటి పరిస్థితి రాకుండా మౌలిక వసతులను కల్పించాలని, వర్షాలు పడిన వంటలు చేసుకోవడానికి వసతిని సమకూర్చాలని, ప్రజలకు దేవాదాయ శాఖ, దాతల సహాయంతో షెల్టర్లను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ ప్రసాద్ రెడ్డి, కొండారెడ్డి, గఫూర్, సికిందర్, రాజు నరసింహారెడ్డి, లక్షీ మ్రదేవి, సావిత్రమ్మ, సుబ్బరాయుడు తదితరు పాల్గొన్నారు.

